# ఫ్యాక్టరీ – ఓ సఘం

"రఘురామయ్యగారూ - మీ ఫ్యాక్టరీలో పన్చేసే ఘనశ్యాం మా వర్కర్లను లేవదీసి గొడవ గొడవ చేస్తున్నాడండీ -" అన్నాడు.

"అదే ఆలోచిస్తున్నాం. అతన్ని తీసేస్తే వర్కర్లందరు పనిమానేస్తారేమో -సమస్య పెద్దదవుతుంది."

"కోర్కెలన్నీ తీరిస్తే ఇక ఫ్యాక్టరీ పెట్టి నిలువ చేసుకునే లాభాలేవి?"

వగైరా ఆలోచనల్తో గతుక్కుమన్నాడు రఘురామయ్య.

"తన గతేమవుతుంది? బట్టల మిల్లులో తను రెండు లక్షలకు కొనబోయే షేర్, - నగరంలోని తన స్నేహితుడు తనూ కలిసి తీద్దామనుకున్న సినిమా - మిస్ జుంజుంలోనెక్ జాకెట్లోని వంపులు, ఆ రాత్రి అనుభవం....ఐస్త్రీలో వున్న రాజరత్నం, కనకలక్ష్మి, వనజాక్షి....కూడా గుర్తుకొచ్చారు. అన్నిటికీ మించి తన కున్న షుగర్, బ్లడ్ప్రెషర్ భూతాల్లాగా, వికృతంగా అట్టహాసం చేస్తున్నాయి....తను ఛస్తే నలుగురు బిడ్డలూ వాళ్ళ పెళ్ళిళ్ళూ, ఇప్పుడే నడుస్తున్న

తన కొడుకు ...వీళ్ళందర్నీ ఎవరు రక్షించాలి? తను బాగుంటే గదా, ఇక్కడ లాభాలొస్తేగద!" - తమాయించుకున్నాడు రఘురామయ్య.

"మనం వెళ్ళి పోలీస్ ఇన్‌స్పెక్టర్ని కలుద్దాం. అంతా ఆయనకే విన్నవించు కుందాం" సంపత్ రెడ్డి సలహా యిచ్చాడు.

రాత్రి ఇన్‌స్పెక్టర్ని 'కలవడం' పూర్తయింది. మర్నాడు పని ప్రారంభ మైన గంటలో ఓ జీప్ వచ్చింది. రెండు మైక్ సెట్స్ దిగాయి ఫ్యాక్టరీ గేటు ముందు షామియానా వెలసింది. రంగు కాగితాల తోరణాలు సినిమా రికార్డుల ధ్వని - అన్ని సమకూరిన వాతావరణం ఏర్పడింది. షామియానా క్రింద వేదిక తయారైంది.

ఇంకా సేపట్లో, తెల్లబట్టలు వేసుకుని సంపత్‌రెడ్డి అతని ఫ్యాక్టరీనుండి ఓ ఇరవైమంది వచ్చారు. వారికి రఘురామయ్య ఫ్యాక్టరీలోని ఉద్యోగి రాఘవులు అనే అతను నాయకత్వం వహించాడు.

రాఘవులు బృందం రఘురామయ్య రూం దగ్గిర నిలబడ్డారు. రాఘవులు లోపలికెళ్ళి ఓ కాగితం యిచ్చాడు. రఘురామయ్య రాఘవులుతో బయటకొచ్చి వర్కర్లతో ఏదో చెప్పాడు. వెంటనే "రఘురామయ్య డౌన్ డౌన్ - యూనియన్ జిందాబాద్ - కార్మిక వ్యతిరేక విధానం నశించాలి" అని గోల కాసేపట్లో రాఘవులు లోనికెళ్ళి ఇరవై నిమిషాల తర్వాత విజయ గర్వంతో బయటి కొచ్చాడు. "కార్మిక ఐక్యత వర్థిల్లాలి - ప్రపంచ కార్మికులారా ఏకం కండి". అని నినాదాలిస్తూ ఫ్యాక్టరీ అంతా తిరిగి అందరికీ చెప్పారు. ఈ రోజు సెలవు - అందరూ రావాలని కూడా చెప్పారు.

ఓ యూనియన్ వుందిగా, మరొకటి యెందుకూ? - అని ఆలోచించి, అర్థం కానందుకు ఆశ్చర్యపడ్డారు కార్మికులు. ఏమో చూద్దాంలే అని అయిష్టంగా కదిలి, షామియానా ముందుకూర్చున్నారు.

కార్యక్రమం మొదలయింది.

అనుకున్నట్లుగా కార్యక్రమం జరిగింది.

'కార్యక్రమమంతా' ముగిసింది.

తల్లి అనారోగ్యం కారణంగా రెండురోజులు వూళ్ళో లేని ఘనశ్యాం ఫ్యాక్టరీకి వచ్చి రావడంతోనే కొత్తయూనియన్ విషయం విని ఆశ్చర్య పోయారు, ఆశ్చర్యం ఆవేశం, కోపం, ఒకదాని నుండి ఒకటి పుట్టుకొచ్చి, చివరకు సరే చూద్దాం అనుకున్నాడు. యూనియనేదైతే ఏం కార్మిక సమస్యలు సక్రమంగా పరిష్కరిస్తే చాలు అనుకున్నాడు. మామూలుగా పనికి హాజరవ సాగాడు.

వారం గడిచింది. కొత్త యూనియన్‌కు వ్యతిరేకత ఏదీ కనిపించలేదు. చాలా మందికి మనసులో రఘురామయ్యకు ఇచ్చిన వినతి పత్రం గుర్తుంది. ఆయనేం జవాబు చెబుతాడో అని కుతూహలంగా కూడావున్నారు.

ఎనిమిదోనాడు ఉదయం, కొత్త యూనియన్ సెక్రటరీ రాఘవుల్ని కల్చుకుని "వినతి పత్రం సమర్పించిన విషయం మీకుతెల్సు కదా! దాని విషయం ఏమయిందో రఘురామయ్యగార్ని మీరే అడిగితే గౌరవప్రదంగా వుంటుం"దన్నాడు ఘనశ్యాం.

"అది మేం సమర్పించింది కాదుగదా" అని ఆశ్చర్యం వ్యక్తం చేసి, "త్వరలో మరో వినతి పత్రం సమర్పిద్దాం" అని కర్తవ్యాన్ని కూడా తెలియ జేశాడు.

కార్మికుల నోర్లు కొట్టించడం తన అభిమతంకాదని తెలిసి కూడా ఇలా మాట్లాడాతాడేం అనీ ఘనశ్యాం అయోమయంలో పడ్డాడు వర్కర్లందర్నీ పిలి పించి కర్తవ్యం ఆలోచించాడు.

పని అపుదాం అన్నారు కొందరు.

పూట గడిచేదెలా అని ఆలోచించారు కొందరు.

అనేక అభిప్రాయాల వాళ్ళు - అభిప్రాయాలు వ్యక్తం చేసుకుని, చర్చించుకుని, వాగి వాగి గొంతులు చించుకుని, తిట్లు తిట్టుకుని ఉద్రేకాలు పెరిగాక - సమ్మె జరగాల్సిందే, కార్మికులకు న్యాయం కావాల్సిందే అనే వాళ్ళు గెలిచారు.

ఇంతలో రాఘవులు అక్కడికి చేరి కొంత మందిని తనవైపు తిప్పు కున్నాడు సమ్మె అవసరం లేదు అని ప్రకటించాడు.

చాలా మందికి ప్రకటన నచ్చలేదు. ఘనశ్యాం నాయకత్వంలో సమ్మె జరిగింది. ఫ్యాక్టరీ మూత పడింది.

రాత్రంతా ఫ్యాక్టరీలో బోలెడు గొడవ లయ్యాయని తేలింది.

పోలీసులు అనుమానం మీద ఘనశ్యాంను, అనుచరుల్లో ముఖ్యుల్ని అరెస్ట్ చేశారు. వాతావరణం చల్లబడింది పరిస్థితులు అదుపులోకొచ్చాయి.

ఫ్యాక్టరీ తెరవాలన్న రాఘవులు కృషి ఫలించింది. రాఘవులు సెక్రటరీగా కలిగిన రిజిష్టర్డు ట్రేడ్‌యూనియన్ ఘనశ్యాం విడుదల కోరుతూ తీర్మానం ఆమోదించింది.

మరునాడు పోలీస్ నుండి యింటికి తిరిగొస్తున్న ఘనశ్యాం తలమీద, కనిపించని చేతులేవో బలంగా దెబ్బలు కొట్టాయి - యింకా అక్కడక్కడ దెబ్బలు - స్పృహలో లేకుండా చేశాయి.

రాఘవులు సారాదుకాణలో తాగి ఎవర్నో కొట్టి గలాటా చేసినందుకు పెట్టబడిన కేసు కొట్టివేయబడింది.

సబ్‌యిన్స్‌పెక్టర్‌గారికి వారు కోరుతున్న చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యింది వీడ్కోలు పార్టీకి సన్నహాలు చేశారు రఘురామయ్య సంపత్‌కుమార్లు.

పేపర్లో —

కార్మికులను అక్రమమైన సమ్మెకు ప్రోత్సహించి వారిని తప్పు త్రోవ పట్టించిన వ్యక్తిని - సమ్మెఆగిన తర్వాత ఎవరో గాయపరిచారని, దర్యాప్తు జరుగుతోందని వార్త వచ్చింది.

రఘురామయ్యకు ఉత్తరం వచ్చింది, అంతా తయారుగావుంది. షూటింగ్ మొదలు పెట్టాలని.

రఘురామయ్య మామగారు బస్తీ వెళ్ళారు. ఇంకో పెద్ద అగ్గి పెట్టెల ఫ్యాక్టరీ పెడదామన్న అల్లుని మాట దాటకుండా - సిటీకి వెళ్ళినప్పుడల్లా లేబర్

ఆఫీసర్ని రఘురామయ్య కలుస్తూనే వున్నాడు విశేషాల్లేవని నిజమైన. అబద్ధాలు చెప్తూనే వున్నాడు.

ఘనశ్యాం సంగతి తెలియదెవరికీ -

ఘనశ్యాంకు వున్న కొందరు నిజమైన అనుచరుల జాడ కూడా తెలీడం లేదు. వీళ్ళంతా ఎటు వెళ్ళి పోయ్యారో ఏమయ్యారో ఫ్యాక్టరీలో ఎవరికీ తెలీదు. అవసరం లేదన్నట్లుగా ఎవరూ పట్టించుకోలేరు.

వాళ్ళు కనిపించడం లేదనుకోవడం తెలివి తక్కువతనం. వాళ్ళలో చీకటి రగులుతూనే వుంది. ఎప్పుడో సమాజం మీద కోట్లాది ఘనశ్యాంలు ప్రశ్నిస్తూ ఉదయిస్తారు తప్పదు !!

వాళ్ళు కనిపించడం లేదనుకోవడం తెలివి తక్కువ తనం.

1975